# క్రైస్తవుడు ఎవరు?

# WHO IS A CHRISTIAN ?

By
Thomas F. Eaves Sr.

"క్రైస్తవుడు" అను నామధేయము దేవుని ప్రజలను వివరించుటకు నూతన నిబంధనలో ముమ్మారు వాడబడినది (అ.కా. 11:26; అ.కా. 26:28 మరియు I పేతురు 4:16). క్రైస్తవుడెవరు? ఒకడు క్రైస్తవునిగా నెట్లు గుర్తించుదువు? క్రైస్తవుడు ఏ లక్షణములు కలిగియుండును? క్రైస్తవుడెవరో గుర్తించుట సాధ్యమా? అనునవి నిత్యత్వముతో నిండిన ప్రశ్నలు. వీటికి అనేక సమాధానములివ్వబడినవి.

## లోకము యొక్క నిర్వచనము

క్రైస్తవుడను మాటకు లోకములో, "దేవుని నమ్ముకొన్న వ్యక్తి", "క్రీస్తు యేసును నమ్మిన వ్యక్తి", "ఒక మంచి వ్యక్తి", "దయగలవాడు, ప్రేమ గలవాడు", "మంచి కార్యములు చేయువాడు", "మత సంబంధమైన వ్యక్తి" అని సర్వసామాన్యముగా నిర్వచింతురు.

## నిఘంటువుల నిర్వచనము

క్రైస్తవుడను పదమును నిఘంటువు, క్రీస్తు యేసును ఆయన బోధించిన సత్యమును నమ్మువాడు లేక బలపరచువాడని: క్రైస్తవ్యమున ననుసరించువాడని: క్రైస్తవ మత నీతి సూత్రములననుసరించువాడని: క్రీస్తులో బయలుపరచబడిన దేవునియందలి విశ్వాస మందు స్థిరుడైనవాడు: క్రీస్తు బోధయందుండి కదలనివారు (అంతియొకయలోని శిష్యులు మొదట క్రైస్తవులనబడిరి - అకా. 11:26).

ఒకనిని క్రైస్తవునిగా గుర్తించుటకివి నిర్వచనములైనను, దేవుని వాక్యము ద్వారా మరియెక్కువ అధికారయుక్తమైన నిర్వచనములివ్వబడినవి.

## క్రైస్తవుడను మాటకు బైబిలు నిర్వచనము

బైబిలుననుసరించి, క్రైస్తవుడు క్షమించబడిన పాపి. ఒకడు దైవాజ్ఞకు అవిధేయుడైనప్పుడు అతని జీవితములో పాపము ప్రవేశించును (I యోహాను 3:4). అపోస్తలుడైన పౌలు రోమా సంఘమునకు తెలియజేయుచూ, "అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" అన్నాడు (రోమా 3:23). పాప ఫలితము లేక జీతమును గూర్చి తదుపరి అదే పుస్తకమునందు అపోస్తలుడైన పౌలు వ్రాసియున్నాడు. "పాపమువలన వచ్చు జీతము మరణము; అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" రోమా 6:23. మరణము దూరపర్చును మరియు పాపము మానవుని దేవుని నుండి నిరంతరము వేరు పర్చును (మత్తయి 25:46).

దేవుని మహోకృప, కనికరము మరియు ప్రేమను బట్టి, తమ పాపములను బట్టి దేవునికి దూరపర్చబడిన మానవులకు రక్షణ సమకూర్చుటకు దేవుడు తన ఏకైక కుమారుని ఈ లోకమునకు పంపెను (యెషయా 59:1-2; యోహాను 3:16; యోహాను 1:29). మానవుని పాపములు యేసు రక్తముచేతనే కడుగబడ గలవు (హెబ్రీ 9:22; హెబ్రీ 9:14, 24-26; 10:12; ప్రకటన 1:5).

ఒకడు ఏలాగు క్రైస్తవుడగునో తెలిసికొనుటకు దేవుని వాక్యమును మాత్రమే పరిశీలించుచున్నామని మనము మనస్సు నందుంచు కొనవలెను. నమ్మినవారు (యోహాను 8:24), పశ్చాత్తాపులై (లూకా 13:3), తమ పాపములను, ప్రభువును ఒప్పుకొని (మత్తయి 10:32-33), పాపప్రాయశ్చిత్తార్థము క్రీస్తు మరణములోనికి బాప్తిస్మము పొందవలెను (మార్కు 16:16; రోమా 6:3-4), అప్పుడు యేసుక్రీస్తు మరణములో చిందించిన రక్తమును విశ్వాసము ద్వారా సంధించును (యోహాను 19:34; రోమా 6:3) మరియు ప్రతిపాపము నుండి కడుగబడును (అ.కా. 2:38).

క్రీస్తు రక్తము వలన కడుగబడి దేవునిబిడ్డ దేవుని ద్వారా, సంఘ మనబడిన క్రీస్తు శరీరమునకు చేర్చబడును (అ.కా. 2:41-47; ఎఫెసీ 4:4; కొలస్స 1:18). అపోస్తలుల కార్యములు 2వ అధ్యాయములో గొప్ప సమూహము విధేయులైనప్పుడు ఈ కార్యమంతయు వివరించబడియున్నది.

* యేసుక్రీస్తు సువార్త బోధించబడినది - అ.కా. 2:22-36
* వినువారు పాపులని గుర్తించిరి - అ.కా. 2:36
* వారు ఏమి చేయవలెనని అడిగిరి - అ.కా. 2:37
* ఏమి చేయవలెనో బోధించబడిరి - అ.కా. 2:38
* వారు విధేయులైరి - అ.కా. 2:41
* దేవుడు వారిని సంఘమునకు చేర్చిరి - అ.కా. 2:47

యేసుక్రీస్తు ఆత్మీయ శరీరమనబడిన క్రీస్తు సంఘమే రక్షించునదని దేవుడు వాగ్దానము చేసెను - ఎఫెసీ 5:23

పాప క్షమాపణ కొఱకు మనుష్యుడేమి చేయునో యేసుక్రీస్తు స్పష్టీకరించియున్నారు.

- ఆయనను నమ్మవలెను - యోహాను 8:24
- పాపములనుండి మారుమనస్సు పొందవలెను - లూకా 13:3
- దేవుని కుమారుడని ఒప్పుకొనవలెను - మత్తయి 10:32-33
- బాప్తిస్మము పొందవలెను - మార్కు 16:16

## క్రైస్తవుడు దైవసేవకుడు

పౌలు తాను దేవుని సేవకుడనని (తీతు 1:1), క్రీస్తు దాసుడనని (రోమా 1:1) వివరించియున్నాడు. యేసు క్రీస్తు దాసుని పని ఫిలిప్పీ పత్రికలో సుస్పష్టముగా వివరించియున్నాడు, "నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభము" (ఫిలిప్పీ 1:21), మరియు గలిలయులకు వ్రాయుచూ, "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొఱకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతి 2:20). దాసుడు తన యజమానుని సేవించవలెనని యేసు తన అపోస్తలులకు బోధించెను (లూకా 17:7-10)

తన దాసుల వలన దేవుడు అనేక అంశములనాశించును:

★ ప్రేమ - యోహాను 14:15; 13:34-35

★ పవిత్ర జీవనము - రోమా 12:1-2; I యోహాను 2:15

## క్రైస్తవుడు ఆరాధించువాడు

క్రైస్తవుడు నిజదేవుడైన యెహోవాను ఆరాధించువాడు (మత్తయి 4:10). ఈ ఆరాధన ఆత్మతోను సత్యముతోను జరిపించవలెను (యోహాను 4:24). ఆత్మతో ఆరాధన చేయుటనగా హృదయ పూర్వకముగా అంతర్గత పురుషునితో ఆరాధించుట, సత్యముతో ఆరాధించుట అనగా ఆయన వాక్యానుసారముగా ఆరాధించుట (యోహాను 17:17). తన కోర్కెల సాధన కొఱకే మనుష్యుడు దేవుని నారాధించిన యెడల అది వ్యర్థారాధన (మత్తయి 15:7-9).

మన ఆరాధనలో దేవుడు గౌరవించబడినప్పుడు, పూజింప బడినప్పుడు, అలంకరించబడినప్పుడు, మహిమపర్చబడినప్పుడు, స్తుతించ బడినప్పుడు ఆరాధన యొక్క ప్రాముఖ్యత సంతరించుకొనును. "ఆయన నామము పరిశుద్ధమైనది. పూజింపదగినది" (కీర్తనలు 111:9) అని బైబిలు చెప్పుచున్నది. **పూజింపదగినది** అను మాట దేవుడు ఆరాధనకు పాత్రుడని బోధించుచున్నది. దేవుని ఆరాధనలోనే క్రైస్తవులు ఒకరికొకరు బోధించుకొనుచు ప్రోత్సహించుకొందురు (కొలస్స 3:16). క్రైస్తవ జీవితములో ఆరాధన బహు ప్రాముఖ్యమైనది (హెబ్రీ 10:25).

## క్రైస్తవుడు అవసరములో నున్నవారికి సహకరించును

క్రైస్తవునిలోని అతి ముఖ్యమైన గుణములలో నొకటి అతని అంతర్గత జీవితములో పెనవేసుకొన్న ప్రేమ. విధేయత వలననే అతడు దేవుని ప్రేమించి యున్నాడనుటకు ఋజువు - (యోహాను 14:15). ఆత్మల రక్షణార్థమైన యేసుక్రీస్తు సువార్త ప్రకటించుటకు యిష్టపడుట వలననే అతడు మానవ జాతిని ప్రేమించుచున్నాడని బయలుపడుచున్నది (రోమా 1:16; మార్కు 16:15). మరియు అతడు అవసర సమయములలో నితరుల నాదుకొనుట వలనను అతని ప్రేమ విశదమగుచున్నది.

శరీర సంబంధమైన అవసరములోను క్రైస్తవుడు ఇతరులకు సహకరించును (గలతి 6:10; యాకోబు 1:27). బైబిలు నందనేక లేఖన భాగములందును ఈ సత్యము మాదిరికరముగా కనబడుచున్నది (అ.కా. 2:44-45; 4:36-37; రోమా 15:26-29; 2 కొరింధి 9:12-15).